# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 01-01-2026** **సమయం : 1.20 గంటలు**

---

# ముఖ్యాంశాలు

**1.** **ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుందని రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ మంత్రి  గుమ్మిడి సంధ్యారాణి అన్నారు.**

**2.** **కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఏడాదిన్నర కాలంలోనే పోలవరం ప్రాజెక్టు పనులను 13 శాతం మేర చేసిందని రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు**

**3** **సహకార వ్యవస్థ సామాన్యుల జీవితాలతో ముడిపడి ఉందని, ఈ రంగాన్ని బలోపేతం చేసి ప్రజలకు మరింత చేరువ చేయడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర సహకార శాఖ మంత్రి కె.అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.**

**4.** **విజయవాడలో రేపటి నుంచి ఈనెల 12వ తేదీ వరకు  36వ విజయవాడ పుస్తక మహోత్సవాన్ని నిర్వహించనున్నట్లు బుక్ ఫెస్టివల్ నిర్వాహకులు విజయకుమార్ వెల్లడించారు.**

**5** **రాజ ముద్రలతో కూడిన కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాలను రేపటి నుంచి పంపిణీ చేయనున్నట్లు పశ్చిమగోదావరి జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి చెప్పారు.**

==========================

ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వం నిర?యాలు తీసుకుంటుందని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి  గుమ్మిడి సంధ్యారాణి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలకు పాలన దగ్గర చేయడానికి పోలవరం జిల్లా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. గతంలో రంపచోడవరం నుంచి పాడేరుకు 300 కిలోమీటర్లు ప్రయాణించాల్సివచేదని, ఇప్పుడు రంపచోడవరం కేంద్రంగా ప్రత్యేక జిల్లా ఏర్పాటుతో ప్రజలకు పాలన పరంగా ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు.

---------------------------

కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఏడాదిన్నర కాలంలోనే పోలవరం ప్రాజెక్టు పనులను 13 శాతం మేర చేసిందని రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. మొత్తంగా చూస్తే ఈ ప్రాజెక్టు పనులు 87 శాతం పూర్తి అయినట్లు వెల్లడించారు. విజయవాడలోని క్యాంపు కార్యాలయంలో ఆ శాఖ అధికారులతో సమీక్షా సమావేశం ఆయన నిన్న నిర్వహించారు. ఈ సందరరేగా మంత్రి మాట్లాడుతూ.. నిర్వాసితులకు ఏడాదిలోనే

వెయ్యి, 894 కోట్ల రూపాయలను విడుదల చేశామని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రాజెక్టును గోదావరి పుష్కరాలు నాటికి పూర్తి చేయాలని సూచించినట్లు మంత్రి నిమ్మల రామానాయుడు తెలియజేస్తూ..

వాయిస్ 27 సెకన్స్

---------------------------

దేశ అభివృద్ధి ప్రయాణంలో 2025 సంవత్సరం ఒక నిర్వచనాత్మక అధ్యాయంగా నిలుస్తుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో 2025 'సంస్కరణల సంవత్సరం'గా నిలిచిన ఈ ఏడాది కాలంలో భారతదేశం సాధించిన పురోగతి గురించి ఆకాశవాణి అందిస్తున్న కథనం..

2025 సంవత్సరంలో భారతదేశం పై ప్రపంచ దేశాల అభిప్రాయం గణనీయంగా మారింది. ప్రపంచ బ్యాంక్ భారత్‌ను అత్యంత ఆర్థిక సమానత్వం ఉన్న సమాజాల్లో ఒకటిగా గుర్తించగా, గత దశాబ్దంలో దాదాపు 17కోట్ల మందిని పేదరికం నుంచి బయటకు తీసుకొచ్చిన దేశంగా ప్రశంసించింది. అంతర్జాతీయ కార్మిక సంస్థ – ILO నివేదిక ప్రకారం సామాజిక భద్రతా కవరేజ్ 64.3 శాతానికి పెరిగగా, అంతర్జాతీయ ద్రవ్య నిధి – IMF UPI ని ప్రపంచంలోనే అతిపెద్ద రియల్‌టైమ్ చెల్లింపుల వ్యవస్థగా గుర్తించింది. గ్లోబల్ ఆవిష్కరణలు, డిజిటల్ నైపుణ్యం AI రంగాల్లో భారత్ కీలక స్థానాల్లో నిలిచింది. మొత్తంగా 2025లో పాలన పరమైన సంస్కరణలతో గ్లోబల్ విశ్వాసాన్ని సంపాదించిన దేశంగా భారత్ నిలిచింది.

---------------------------

సహకార వ్యవస్థ సామాన్యుల జీవితాలతో ముడిపడి ఉందని, ఈ రంగాన్ని బలోపేతం చేసి ప్రజలకు మరింత చేరువ చేయడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర సహకార శాఖ మంత్రి కె.అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. శ్రీకాకుళం జిల్లా కేంద్రంలో 'అంతర్జాతీయ సహకార సంవత్సరం – రాష్ట్ర స్థాయి సహకార సదస్సు 2025' ముగింపు వేడుకలను నిన్న నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ రైతాంగానికి క్షేత్రస్థాయిలో అండగా నిలిచేందుకు సహకార సంఘాలు ఎంతో అవసరమన్నారు. ఒకప్పుడు సాంకేతికతకు దూరంగా ఉన్న సహకార వ్యవస్థ, ఇప్పుడు కంప్యూటరీకరణతో వాణిజ్య బ్యాంకులతో పోటీ పడే స్థాయికి ఎదిగిందని మంత్రి కె.అచ్చెన్నాయుడు కొనియాడుతూ..

వాయిస్ 26 సెకన్స్

---------------------------

విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో రేపటి నుంచి ఈనెల 12వ తేదీ వరకు 36వ విజయవాడ పుస్తక మహోత్సవాన్ని నిర్వహించనున్నట్లు బుక్ ఫెస్టివల్ నిర్వాహకులు విజయకుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఆకాశవాణితో మాట్లాడుతూ పుస్తక మహోత్సవానికి సంబంధించిన వివరాలను వెల్లడించారు. ప్రతి రోజు మధ్యాహ్నం 2 గంటల నుంచి రాత్రి 8 గంటల 30 నిమిషాల వరకు పుస్తక ప్రదర్శన కొనసాగుతుందని చెప్పారు. సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఏ. నరసింహ ఈ పుస్తక మహోత్సవాన్ని ప్రారంభిస్తారని విజయకుమార్ తెలియజేస్తూ..

వాయిస్ 30 సెకన్స్

---------------------------

ఆంధ్ర సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో ఈనెల 3వ తేదీ నుంచి 5వ తేదీ వరకూ గుంటూరులో మూడవ ప్రపంచ తెలుగు మహాసభలను నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు గజల్ శ్రీనివాస్ తెలిపారు. గుంటూరు నగరంలోని భారతీయ విద్యా భవన్‌లో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతు. తొలి రోజు ఉదయం తొమ్మిది గంటలకు అన్నమయ్య గళార్చనలతో మహాసభలు ప్రారంభమవుతాయని చెప్పారు. ఈనెల 5వ తేదీన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరై మూడవ ప్రపంచ తెలుగు మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరిస్తారని చెప్పారు.

---------------------------

'వికసిత్ భారత్ – గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవిక మిషన్ (గ్రామీణ్)'పథకంపై ఈనెల 5వ నుంచి పశ్చిమగోదావరి జిల్లాలోని గ్రామాలలో గ్రామసభలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధికారులను ఆదేశించారు. భీమవరం నుంచి దృశ్య మాధ్యమం ద్వారా 'వికసిత్ భారత్ – గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవిక మిషన్ (గ్రామీణ్)' పథకం పనులపై కలెక్టర్ అధికారులతో సమీక్ష సమావేశం నిన్న నిర్వహించారు. ఈ సందఠరేగా ఆమె మాట్లాడుతూ.. వీబీ–జీ రామ్ జీ పథకంలో భాగంగా 100 రోజుల పని దినాలను 125 రోజులకు పెంచినట్లు తెలిపారు. ఈ పని దినాలకు సంబంధించి వేతనాలను 60 శాతం కేంద్ర ప్రభుత్వం 40 శాతం రాష్ట్ర ప్రభుత్వం చెల్లించనున్నట్లు వివరించారు.

---------------------------

రాజ ముద్రలతో కూడిన కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాలను రేపటి నుంచి పంపిణీ చేయనున్నట్లు పశ్చిమగోదావరి జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి తెలిపారు. భీమవరం నుంచి పట్టా దార్ పాస్ పుస్తకాలు పంపిణీ, రెవెన్యూ క్లినిక్ నిర్వహణ అంశాలపై జేసీ ఆర్డీవోలు, తాహసీల్దారులతో దృశ్య మాధ్యమం ద్వారా సమీక్ష సమావేశం నిన్న నిర్వహించారు. జిల్లాకు 75 వేల,8 వందల నాలుగు పట్టా దారు పాసు పుస్తకాలు వచ్చాయని, వీటిని 110 గ్రామాలలో పంపిణీ చేసేందుకు తహసిల్దార్లు అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. పట్టాదార్ పాస్ పుస్తకాలలో వివరాలు సక్రమంగా ఉన్నది, లేనిది క్షుణ?ంగా పరిశీలించి రైతులకు అందజేయాలని చెప్పారు.

---------------------------

ఆంధ్రప్రదేశ్, యానాంలో దిగువ ట్రోపో ఆవరణంలో ఉత్తర, ఈశాన్య దిశగా గాలులు వీస్తున్నాయని అమరావతిలోని భారత వాతావరణ కేంద్రం తెలిపింది. వీటి ఫలితంగా రాష్ట్రంలోని ఉత్తర కోస్తా, యానాంలలో ఈ రోజు రేపు ఒకటి రెండు చోట్ల పొగమంచు కురిసే అవకాశం వుందని వాతావరణ శాఖ అధికారి జి లక్ష్మీ పేర్కొంటూ...

వాయిస్.... 18 సెకన్లు

=====================